# ప్రజలపై చేతబడులా?

-మొదటిపేజీ తరువాయి

కూకట్‌పల్లిలో రూ.వందల కోట్ల విలువైన 11 ఎకరాల స్థలాన్ని కేటాయించి, పేదలు నివసించే ప్రాంతంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఐటీ కంపెనీల నడుమ, శిల్పారామం పక్కన రూ.1,000 కోట్ల విలువైన 3.5 ఎకరాల స్థలాన్ని 'ఇందిరమ్మ మహిళా శక్తి' స్టాళ్లకు కేటాయించి, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను, పిండి వంటలను విక్రయించుకునేలా అమెజాన్ లాంటి ఈ--కామర్స్ సంస్థలతో సైతం అనుసంధానం చేశాం. పేదల కోసం నిర్మించే ఇళ్లకు సంబంధించి స్థలాన్ని పూర్తి ఉచితంగా ఇస్తున్నాం. పేదల ఇళ్లకయ్యే రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా రద్దు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, కంటోన్మెంట్, ఎల్బీనగర్, ఉప్పల్ లాంటి ప్రాంతాల్లో ఇతర జిల్లాలు, రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి పనిచేస్తున్న పేదలకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం..' అని రేవంత్ చెప్పారు.

### 22ఏ భూములపై ఆందోళన వద్దు

'నిషేధిత జాబితా (22 ఏ)ల్లో ఉన్న భూములకు సంబంధించి హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. 22 ఏలో చేరిన భూముల సర్వే నంబర్లకు బై నంబర్లు ఇచ్చి హక్కుదారుల సమస్యలను పరిష్కరిస్తాం. కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలం అంగుళం కూడా ఎక్కడికీ పోదు. కోర్టు కేసులున్న స్థలాల వరకు పక్కనపెట్టి మిగతా వాటికి బై నంబర్లు ఇచ్చి సమస్య పరిష్కరిస్తాం. భూములు, కట్టుకున్న ఇళ్లు 100% రిజిస్ట్రేషన్ అయ్యేలా చేస్తాం. సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేసే సంఘాలను, వ్యక్తులను నమ్మొద్దు..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### రూ.8.11 లక్షల కోట్ల అప్పులున్నా సంక్షేమం ఆగదు

'గత పాలకులు మాపై రూ.8.11 లక్షల కోట్ల భారీ అప్పుల భారం మోపారు. నడుము వంగిపోయే అప్పుల భారం ఉన్నప్పటికీ, రూపాయి రూపాయి కూడబెట్టి ప్రజా సంక్షేమాన్ని నడిపిస్తున్నాం. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే కోళ్లకు, బర్రెలకు వేసే పరిస్థితి ఉండేది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.25 కోట్ల మంది ప్రజలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నాం. 55 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నాం..' అని సీఎం తెలిపారు.




### కూకట్‌పల్లి రుణం తీర్చుకుంటా..

'మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గం నా రాజకీయ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించింది. నాడు నిధులు మంజూరు చేసే అధికారం లేకపోయినా బస్తీల్లో ప్రజలు నా వెన్నంటి నిలిచారు. ఆ రుణాన్ని తీర్చుకునే అవకాశం ఇప్పుడు ముఖ్యమంత్రిగా వచ్చింది. కూకట్‌పల్లి అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు ఆదేశాలు ఇచ్చా. నియోజకవర్గంలో రోడ్లు, ఫ్లైఓవర్లు, చెరువుల పునరుద్ధరణ, పాఠశాలలు, కళాశాలల నిర్మాణం, పారిశ్రామిక అభివృద్ధి పనులను వేగవంతం చేస్తాం..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### వచ్చే ఏడాది ఇందిరమ్మ టవర్స్ నుంచి బోనాలు: పొంగులేటి

'ఇందిరమ్మ టవర్స్ నుంచి వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆనాటి ప్రభుత్వం కమీషన్లు రావనే కారణంతో పేదలకు ఇళ్ళు కట్టలేదని, కమీషన్లు వచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. దీనికి భిన్నంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం.. ఎకరా రూ.200 కోట్ల వరకు ఉన్నప్పటికీ హైదరాబాద్ మహానగరంలో పెద్ద పెద్ద టవర్స్ పక్కనే పేదలకు కూడా ఇళు నిర్మించాలని నిర్ణయించి ఆచరణలోకి తెచ్చిందని తెలిపారు. తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి సంకల్పించామని దీనికి సంబంధించి ఇప్పటివరకు 51 వేల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అందరి సమక్షంలో ఎటువంటి లాలూచీలు లేకుండా, మంత్రుల సిఫారసులు సైతం లేకుండా అందరి ముందు లక్కీ డిప్ తీసి ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. లబ్ధిదారులకు ముందే ఇళ్ల వివరాలను అందిస్తాం కాబట్టి వారు దగ్గరుండి కాంట్రాక్టర్‌తో నాణ్యంగా తమ ఇళ్ళను కట్టించుకోవచ్చునని సూచించారు.

### మూడింతల ఇళ్లు నిర్మించకుంటే మళ్లీ పోటీ చేయను

గత ప్రభుత్వం పదేళ్లలో నిర్మించిన ఇళ్ల కంటే మరో రెండున్నరేళ్లలో మూడింతలు ఎక్కువగా ఇళ్లు నిర్మిస్తామని, ఒకవేళ అది చేయకపోతే తాను మరోసారి శాసనసభకు పోటీ చేయనని పొంగులేటి ప్రకటించారు. రెండున్నరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాంతంలో కొన్ని భూములు నిషేధిత జాబితాలో ఉన్నట్లు శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చారని, అవి ప్రభుత్వ భూములు కాకపోతే రెండు రోజుల్లోనే ఆ భూములపై నిషేధం తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లైక్ కొట్టండి - రివ్యూ పెట్టండి - డబ్బులు పట్టండి

# ఆఫర్‌కు ఆశపడితే అంతే సంగతులండీ!

చాలా మంది గృహిణులు ఇంటి నుంచే డబ్బు సంపాదించి తమ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ఆశిస్తారు. సైబర్ నేరగాళ్లు అటువంటి మహిళలను మోసపూరితమైన "వర్క్ ఫ్రమ్ హోమ్" ఉద్యోగ ఆఫర్లతో లక్ష్యంగా చేసుకుంటున్నారు. వారు యూట్యూబ్ వీడియోలను లైక్ చేయడం, ఉత్పత్తి ప్యాకేజింగ్, చేతిరాత పని లేదా నిర్దిష్ట అసైన్‌మెంట్‌లను పూర్తి చేయడం వంటి వివిధ పనులను ప్రచారం చేసి, నమ్మకాన్ని పెంచుకోవడానికి మొదట చిన్న మొత్తాలను చెల్లిస్తారు. ఆ తర్వాత బాధితుల ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బును కాజేస్తారు.

### మహిళ సంఖ్యే ఎక్కువ

రాష్ట్రవ్యాప్తంగా నమోదైన 'వర్క్ ఫ్రమ్ హోమ్' మోసాల బాధితుల్లో అధిక శాతం మహిళలే ఉన్నారు. సైబర్ ముఠాలు తమ ఖాళీ సమయంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, గూగుల్ వంటి సోషల్? మీడియాలో వెతికే వ్యక్తుల కోసం కాచుకుని ఉంటాయి. వారు ప్రత్యేకంగా మహిళలను నకిలీ వెబ్‌సైట్‌లు, వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలను వాగ్దానం చేసే ప్రకటనలతో లక్ష్యంగా చేసుకుంటారు. ఈ లింక్‌లపై క్లిక్ చేస్తే, వినియోగదారులు వాట్సాప్ లేదా టెలిగ్రామ్ గ్రూపులకు మళ్లిస్తారు.

హస్తినాపురానికి చెందిన ఒక యువతి ఇన్‌స్టాగ్రామ్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగానికి సంబంధించిన ప్రకటనను చూసింది. గూగుల్‌లో రివ్యూలు పోస్ట్ చేస్తే రోజువారీ పారితోషికం లభిస్తుందని మోసగాళ్లు ఆమెను నమ్మించారు. మొదట్లో ఆమె కొంత ఆదాయం సంపాదించింది. అయితే మరింత సంపాదించడానికి సూచించిన విధంగా డబ్బు పెట్టుబడిగా



పెట్టమని మోసగాళ్లు ఆమెను ఒప్పించారు. దీంతో ఆమె రూ.1.96 లక్షలు బదిలీ చేసి మోసానికి గురైంది.

హైదరాబాద్‌లోని బోడుప్పల్‌కు చెందిన 58 ఏళ్ల గృహిణి ఇన్‌స్టాగ్రామ్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రకటనను చూసింది. వీడియోలను లైక్ చేసినందుకు డబ్బు చెల్లిస్తామని వాగ్దానం చేసి మోసగాళ్లు ఆమె నుంచి రూ.3.89 లక్షలు వసూలు చేశారు. తన నష్టాలను తిరిగి పొందాలని ఆశతో ఆమె మరో ఆన్‌లైన్ ప్రకటనకు చేతిరాత ఉద్యోగానికి స్పందించి, అందులో ఉన్న నంబర్‌ను సంప్రదించింది.

ఉద్యోగ ధ్రువీకరణ, స్టేషనరీ ఛార్జీలు, ఆధార్, పాన్ తనిఖీలు, ఐటీ చెల్లింపులు, ప్రాసెసింగ్ ఫీజులు, బ్యాంకు లావాదేవీల ఛార్జీల నెపంతో నేరగాళ్లు ఆమె నుంచి మొత్తం రూ.19.18 లక్షలు వసూలు చేశారు. ఈ విధంగా ఒకే మహిళ రెండుసార్లు మోసపోవడం గమనార్హం.

### రూ.లక్షలు సంపాదించవచ్చనే భ్రమ కలిగిస్తారు

ఒక వ్యక్తి గ్రూపులో చేరిన తర్వాత, మోసగాళ్లు అటువంటి పని ద్వారా భారీ మొత్తంలో డబ్బు సంపాదించినట్లుగా నకిలీ స్క్రీన్‌షాట్‌లను పోస్ట్ చేస్తారు. పెన్సిళ్లు ప్యాక్ చేయడం, గూగుల్‌లో హోటల్ రివ్యూలు రాయడం, లేదా యూట్యూబ్ వీడియోలను 'లైక్' చేయడం వంటి సాధారణ పనులు చేయడం ద్వారా రూ.లక్షలు సంపాదించవచ్చనే భ్రమను వారు కల్పిస్తారు. ఈ వాగ్దానాలను నిజమని నమ్మి, బాధితులు తరచుగా తమ బ్యాంకు ఖాతాలు లేదా పొదుపు ఖాతాల నుంచి డబ్బును బదిలీ చేస్తుంటారు. చివరికి మోసపోయిన తర్వాత వారు తమ డబ్బును తిరిగి పొందలేకపోతారు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

ఉద్యోగ అవకాశం కోసం రిజిస్ట్రేషన్ లేదా ఇతర రుసుముల పేరుతో డబ్బు అడిగితే అది ఒక మోసమని గుర్తించాలి. ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు ఇస్తామని ఆన్‌లైన్‌లో వచ్చే ప్రకటనలను చూసినప్పుడు, ఆ ఆఫర్ నిజమో కాదో నిర్ధారించుకోవడానికి నేరుగా ఆ కంపెనీని సంప్రదించాలి. ఒకవేళ మీరు అటువంటి మోసానికి గురై డబ్బు నష్టపోతే, వెంటనే టోల్-ఫ్రీ నంబర్ 1930ని, 'నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్'ను లేదా మీ స్థానిక పోలీసులను సంప్రదించాలి.

# కార్పొరేట్ పాఠశాలలా.. కబళించే స్కూళ్లా

హైదరాబాద్ : ఉత్తమమైన విద్య అందుతుందని.. ఉపాధ్యాయులు మెరుగ్గా బోధన చేస్తారని.. తమ పిల్లలు ప్రయోజకులవుతారని చాలామంది తల్లిదండ్రులు కార్పొరేట్ పాఠశాలలకు పంపిస్తుంటారు. అప్పులు తెచ్చి అయినా సరే తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తుంటారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సదుపాయాలు ఉండవని.. ఉపాధ్యాయుల లో జవాబుదా రితనం కనిపించదని.. పిల్లలకు సక్రమమైన విద్య అందదని భావించే తల్లిదండ్రులు.. తమ స్తోమతకు మించినా సరే పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పిస్తుం టారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని కాపాడి.. విద్యార్థులకు ఉత్తమమైన విద్య అందించి.. మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన యాజమా న్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. తల్లిదండ్రుల నుంచి లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ.. విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల పాలిట శాపంగా మారుతుంది. పైగా ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారు. విద్యార్థులతో



స్నేహపూర్వకంగా మెలగాల్సిన చోట దారుణంగా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్న దమ్మాయిగూడ లో శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల మధ్య ర్యాగింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఒక పదవ తరగతి విద్యార్థిని తోటి విద్యార్థులు కర్రలతో కొట్టారు. బూటు కాళ్లతో తన్నారు.. ఈ విషయం ఆ విద్యార్థి తల్లిదండ్రుల పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. తోటి విద్యార్థుల దాడిలో గాయపడిన అభిషేక్ అనే విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్నాడు. మరోవైపు ఈ వ్యవహారాన్ని ఆసుపత్రి యాజ మాన్యం మరో విధంగా చిత్రీకరించడం మొదలుపెట్టింది. ఆ విద్యార్థి మెట్లపై నుంచి పడినట్టు చెబుతోంది. వాస్తవానికి విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండేలాగా యాజమాన్యం కృషి చేయాలి. విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం బాటలు పరచాలి. తోటి విద్యార్థుల మధ్య ఈ స్థాయిలో ర్యాగింగ్ జరిగింది అంటే అది ముమ్మాటికి యాజమాన్యం నిర్లక్ష్యమే. ఉన్నతమైన చదువులు చెప్తారని శ్రీ చైతన్య లో చేర్పించాం. భారీగా ఫీజులు కూడా చెల్లిస్తున్నాం. అయినప్పటికీ ఇక్కడ విద్యార్థులకు సరైన సెక్యూరిటీ లేదు. తోటి విద్యార్థులు ఒకరిని ఒకరు కొట్టుకుంటుంటే మేనేజ్మెంట్ ఏం చేస్తోంది.. విద్యార్థులను పర్యవేక్షించాలి కదా.. నిత్యం కనిపెట్టుకొని ఉండాలి కదా. ఇంతలా దాడులు చేసుకున్నారంటే ఏమనుకోవాలి.. ర్యాగింగ్ విష సంస్కృతి ఈ స్థాయిలో పెచ్చరిల్లిపోతుంటే మేనేజ్మెంట్ నిశ్శబ్దంగా ఉంది.. మా అబ్బాయి పరిస్థితి చూస్తే దారుణంగా ఉందని అభిషేక్ తల్లిదండ్రులు చెప్తున్నారు. మరి దీనిపై యాజమాన్యం ఇంతవరకు స్పందించలేదు.

## నకిలీలకు చెక్..

-మొదటిపేజీ తరువాయి

అనే అక్షరాలు ఉంటాయి. సాధారణ ముద్రణతో నకిలీ చేయడానికి వీలులేని మైక్రోటెక్స్ట్, ప్రత్యేక కోణంలో చూసినప్పుడు మాత్రమే కనిపించే '+శీ+', 'హతీఅస్త్రఅఖిశ్రీ' వంటి పదాలను కూడా ఇందులో పొందుపరిచారు. వీటితో పాటు, కాంతికి ఎదురుగా ఉంచినప్పుడు కనిపించే వాటర్‌మార్క్ లోగో, అతినీలలోహిత కాంతిలో మెరిసే ఇన్విజిబుల్ లోగో, కార్డు వివరాలను ధ్రువీకరించే ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, గిలోష్ ప్యాటర్న్ వంటి అత్యాధునిక సాంకేతికతను జోడించారు. కరెన్సీ నోట్లు, పాస్‌పోర్టుల తయారీలో అనుసరించే అత్యున్నత భద్రతా ప్రమాణాలను ఈ కార్డుల తయారీలోనూ పాటించడం ద్వారా నకిలీ కార్డుల ముద్రణను పూర్తిగా నిరోధించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.6 కోట్ల ఆహార భద్రత కార్డులు ఉండగా, వాటి ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారు. ఈ నూతన స్మార్ట్ కార్డుల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు సక్రమంగా అందేలా చూడటమే తమ అంతిమ లక్ష్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## బీసీ మహిళలకు ఫ్రీగా ఆటోమేటెడ్ కుట్టుమిషన్ల పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

అందజేస్తామని చెప్పారు. ఈ నెల 15 నుంచి వచ్చే నెల 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించారు.

### పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు

మహిళా ఆర్థిక స్వావలంభనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బలహీనవర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్న పొన్నం ప్రభాకర్,? సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. స్వయం ఉపాధి, టైలరింగ్, వ్యాపార అవకాశాలతో మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు.

### నియోజకవర్గానికి 1000 మిషన్లు

రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి 1,000 చొప్పున మిషన్లు కేటాయించామని మంత్రి తెలిపారు. తెలంగాణలో మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను బీసీ మహిళలకు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. బీసీ మహిళలకు నియోజకవర్గానికి 1000 ఆటోమేటిక్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నాం. బలహీనవర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్సం. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది.

### ఆధునిక ఆటోమేటిక్ మిషన్లు

పాతకాలపు చేతి మిషన్ల కంటే వేగంగా, తక్కువ శ్రమతో ఎక్కువ దుస్తులు కుట్టడానికి వీలుగా ఉండే ఆటోమేటిక్ కుట్టు మిషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తోంది. లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా పూర్తిగా ప్రభుత్వ సబ్సిడీతో కుట్టు మిషన్లు అందించడం ఈ పథకం ప్రత్యేకత. ఆధునిక కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందుతూ తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి తెలిపారు. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆదాయం ఆర్జించే స్వయం ఉపాధి మహిళలుగా, భవిష్యత్ మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు.

## కాంగ్రెస్ ఉన్నంత కాలం దేశంలో లౌకికవర్గాలకు మనుగడ

-మొదటిపేజీ తరువాయి

చూపాలని సవాల్ విసిరామని అన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం దేశంలో లౌకిక వర్గాలకు మనుగడ ఉంటుందని, లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.

### వాళ్లు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేస్తారు

బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదని, ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారని సీఎం విమర్శించారు. డబ్బులున్న వాళు ప్రశ్నపత్రాలు కొనుగోలు చేస్తారని, ప్రశ్నపత్రాలు కొనుగోలు చేసిన వారి నియామకానికి గతంలో కృషి చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిని చేసిందని, తమ అనుయాయులను పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులను చేశారని ఆరోపించారు. "కాంగ్రెస్ పార్టీ అంటే సెక్యులర్, కాంగ్రెస్‌కు హిందూ, ముస్లింలు రెండు కళ్లు లాంటి వారు. కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. వెంటనే చాలామంది దీన్ని వ్యతిరేకిస్తూ మైనార్టీ రిజర్వేషన్లు అవసరంలేదని మాట్లాదారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసి ఈ రిజర్వేషన్లు తీసేయాలని ప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రిజర్వేషన్లు తీసుకొస్తే వాటిని రద్దు చేయడంలో నరేంద్ర మోదీ, అమిత్ షా విఫలమయ్యారు. అమిత్‌షా తెలంగాణలోని చేవళ్లకు వచ్చి మాట్లాదారు. వారి పాలనలో మైనార్టీ రిజర్వేషన్లు తీసేస్తామని హామీ ఇచ్చారు. ధైర్యం ఉంటే తెలంగాణలో కాదు గుజరాత్‌లోని మైనార్టీ రిజర్వేషన్లు తీసేయండి మేం చూస్తామని చెప్పాం"

హిందూ, ముస్లింలను వేర్వేరుగా చూడను : కాంగ్రెస్ వచ్చాక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామన్న రేవంత్ రెడ్డి, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో విద్యావంతులను నియమించామని తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-1 పోస్టుల భర్తీ చేపట్టామని, గ్రూప్-1 రద్దు చేయాలని సుప్రీంకోర్టు వరకు బీఆర్ఎస్ నేతలు వెళ్లారని ఆరోపించారు. సుప్రీంకోర్టులోనూ మంచి లాయర్‌ను పెట్టి గ్రూప్-1 నియామకాలు పూర్తి చేశామని, గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడించారు. హిందూ, ముస్లింలను వేర్వేరుగా చూడనని, రెండు కళ్లలా చూస్తానని స్పష్టం చేశారు. నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3 కోట్ల ప్రోత్సాహకం ఇచ్చామని, క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇవ్వడం అంత తేలిక కాదని, నిబంధనలు పక్కనపెట్టి సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చామని గుర్తు చేశారు.

## రీల్ టీచర్స్....

ఖమ్మం : ఆమె పేరు గౌతమి రాథోడ్. పేరుకు తగ్గట్టుగానే అందంగా ఉంటుంది. గొంతు కూడా శ్రావ్యంగా ఉంటుంది. పైగా గవర్నమెంట్ టీచర్. రీల్స్ చేయడం ఆమె చాలా ఇంట్రెస్ట్. తాను పనిచేస్తున్న స్కూల్లో రీల్స్ చేసేది. రీల్స్ ద్వారా ఆమె సోషల్ మీడియాలో విపరీతంగా పాపులారిటీ సంపాదించుకుంది. సెలబ్రిటీ అయిపోయింది. అనుసరించే వారు కూడా భారీగా ఉండటంతో ఆమె రేంజ్ పెరిగిపోయింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. వచ్చిన ఫేమ్ ద్వారా ఆమె కొన్ని ప్రవేట్ సంస్థలకు ప్రచారం చేస్తున్నట్టు విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయి. దీంతో విద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగారు. విచారణ నిర్వహించారు. ఆమెను సస్పెండ్ చేశారు. ఇటీవల ఆమెకు పోస్టు లభించింది. విధుల్లోకి వెళ్లాల్సిన ఆమె సోషల్ మీడియా ద్వారా ఒక వీడియో రిలీజ్ చేశారు. తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఆమె నిర్ణయం ఒక రకంగా సంచలనం కలిగించింది. ఆమె రీల్స్ చేస్తున్నప్పుడు తోటి ఉద్యోగులు హేళనకు గురిచేసారట. ఆమెను ఇబ్బంది పెట్టారట. తట్టుకోలేక కష్టపడి సాధించిన ఉద్యోగాన్ని వదులుకున్నానని గౌతమి సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేసింది. తాను స్కూల్లో.. విద్యార్థులకు పాఠాలు చెప్పే సమయంలో ఎటువంటి రీల్స్ చేయలేదని ఆమె స్పష్టం చేసింది. ఒకవేళ తాను అలా రీల్స్ చేసి ఉంటే విద్యార్థులు లేదా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తనమీద ఫిర్యాదు చేసి ఉండేవారు కదా అంటూ ఆమె ప్రశ్నించారు. అప్పట్లో గౌతమి మీద విద్యాశాఖ సస్పెన్షన్ వేటు వేసినప్పుడు.. దానిని తొలగించాలని ఆమె ఏకంగా ఆరు నెలల పాటు విద్యాశాఖ కార్యాలయం చుట్టూ తిరిగింది. చైతన్య జై ని ఆమెను కనీసం పట్టించుకోలేదు. తనను మనిషిలా కూడా చూడలేదని గౌతమి తన సెల్ఫీ వీడియోలో వాపోయింది. ఒక దశలో చైతన్య ఆమెను ఉద్దేశించి నువ్వు నా దగ్గరికి రావద్దు.. వెళ్లిపో అంటూ గట్టిగా కేకలు వేశారని గౌతమి సోషల్ మీడియాలో వాపోయింది. తన మీద ఆరు నెలలపాటు సస్పెన్షన్ వేటి వేసినప్పుడు తోటి ఉపాధ్యాయులు.. ఉపాధ్యాయ సంఘాలు కనీసం అండగా నిలబడలేదని గౌతమి వాపోయింది. సరిగ్గా 6 నెలల క్రితం గౌతమి గురించి తెలంగాణ వ్యాప్తంగా చర్చ నడిచింది. రీల్స్ టీచర్గా ఆమె పేరు పొందింది.

# శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- పల్లకి ఊరేగింపులో భక్తులతో ఎమ్మెల్యే
- శివుని ఆజ్ఞ లేనిది చీమైన కుట్టదు
- శబరిమాతనే నాతో షెడ్డు వేయించింది
- నియోజకవర్గంలో శబరిమాత భక్తుల కొరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తా



**.బోథ్.సి.కె.న్యూస్.** బోథ్ మండలంలోని కన్గుట్ట గ్రామంలో నిర్వహించిన శ్రీ శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖండ జ్యోతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శబరిమాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తులతో కలిసి పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, గ్రామంలో ఆధ్యాత్మికత, భక్తి భావం మరింత పెంపొందాలని కోరుకున్నారు.
అనంతరం ఈ సందర్భంగా భక్తులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆత్మీయంగా మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో శబరిమాత భక్తులే ఎక్కువగా ఉన్నారని, కన్గుట్ట గ్రామంలో ఇంత పెద్ద షెడ్డును ఆ శబరిమాతనే నాతో వేయించిందన్నారు. రానున్న రోజుల్లో కచ్చితంగా అన్ని గ్రామాల్లో గల శబరిమాత ఆశ్రమాలను అభివృద్ధి చేస్తానన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిప్రి గ్రామంలో గోదాం నిర్మాణానికి ప్రతిపాదన



**బజార్హత్నూర్ సి కె న్యూస్**ఆదిలాబాద్ జిల్లా: బజార్హత్నూర్ మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ బోథ్ పరిధిలో నూతనంగా ఏర్పాటైన సబ్ మార్కెట్ యార్డ్ పిప్రి గ్రామంలో గోదాం నిర్మాణానికి కార్యరూపం ఇచ్చేందుకు స్థల పరిశీలన
తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారికి 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపేందుకు స్థలాన్ని పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మల్లెపూల సత్యనారాయణ గారు, సెక్రటరీ శ్రీ శ్రీకాంత్ రెడ్డి గారు, పిప్రి సర్పంచ్ శ్రీ లింగ రెడ్డి గారు, నాయకులు శ్రీ పన్నాల శమేందర్ రెడ్డి గారు, శ్రీ కౌసర్ గారు మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.
గోదాం నిర్మాణం పూర్తయితే పిప్రి మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులకు తమ ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకునే అవకాశం లభిస్తుంది. రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, మద్దతు ధర వద్ద వెంటనే అమ్ముకునే సౌకర్యం కలుగుతుందని నాయకులు అన్నారు
ఈ ప్రతిపాదనకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేస్తారని చైర్మన్ సత్యనారాయణ గారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్




దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటే లక్ష్యంతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి, త్రివర్ణ పతాకానికి గౌరవం తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి భావం మరింత బలపడాలని, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా ప్రజలు స్వచ్ఛందంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, అఖండతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.
"ఇంటింటా త్రివర్ణం.. గుండెగుండెలో దేశభక్తి" అనే స్ఫూర్తితో ప్రజలంతా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పతంగే బ్రహ్మానంద్ కోరారు.
ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకులు, పట్టణ కౌన్సిలర్లు వార్డ్ సభ్యులు, సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# సీతారామ కాలువలో నాణ్యత డొల్ల..

- సీతారామ కాలువకు నాసిరకం తూట్లు!
- కాంట్రాక్టర్ల పనితీరుపై గగ్గోలు!
- రైతులకు ఉపయోగం కంటే సమస్యలే ఎక్కువ!
- కాలినడకన వెళ్లాలన్నా కష్టం.. ట్రాక్టర్ వెళ్లాలన్నా దారి లేదు
- అధికారుల పర్యవేక్షణ ఏదీ?.. కాంట్రాక్టర్లపై చర్యలకు డిమాండ్
- కాలువలోకి దిగేందుకు మెట్లు లేవు.. పశువులు జారిపడితే పరిస్థితి ఏంటి?
- నీటి తాకిడికి కట్ట కొట్టుకుపోతే పంటలకు భారీ నష్టం తప్పదంటున్న రైతులు




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 13 2026:** రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనుల్లో నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏన్కూర్ మండల పరిధిలో నిర్మించిన కాలువలో పట్టుమని పది రోజులు నీటిని విడుదల చేయగానే సైడ్ సీసీ పనులు పలుచోట్ల ధ్వంసం కావడం చర్చనీయాంశంగా మారింది. కాంక్రీట్ పలకలు విరిగి కాలువలో పడిపోవడం, వాటి వెనుక ఉన్న మట్టి కట్ట కోతకు గురికావడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాలువ నిర్మాణంలో భాగంగా ఇరువైపులా చేపట్టిన సీసీ పనులు నీటి ప్రవాహాన్ని తట్టుకోలేక దెబ్బతిన్నాయని స్థానికులు చెబుతున్నారు. పట్టుమని పది రోజులు కూడా నీటిని వదలకముందే సైడ్ సీసీలు ఎక్కడికక్కడ ధ్వంసమయ్యాయని పేర్కొంటున్నారు. కాంక్రీట్ పనుల్లో నాసిరకం సామగ్రిని ఉపయోగించడం, సరైన పద్ధతిలో నిర్మాణం చేపట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని రైతులు ఆరోపిస్తున్నారు.
సైడ్ ఫ్లోరింగ్ కూలిపోవడంతో దాని వెనుక ఉన్న మట్టి బయటపడింది. నీటి ప్రవాహం పెరిగే కొద్దీ మట్టి కోతకు గురై కాలువ గట్టు మరింత బలహీనపడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతులకు దారేది?

కాలువ నిర్మాణం వల్ల రైతులకు మరోవైపు రాకపోకల సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక వైపు కాలువ గట్టుపై కాలినడకన వెళ్లేందుకు కూడా అనువుగా లేదు. మరోవైపు ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు వెళ్లేందుకు సరైన మార్గం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువలోకి దిగేందుకు, అత్యవసర సమయంలో పైకి వచ్చేందుకు అవసరమైన మెట్లు, ర్యాంపులు కూడా ఏర్పాటు చేయలేదని స్థానికులు చెబుతున్నారు.
ఆవులు, గేదెలు వంటి పశువులు ప్రమాదవశాత్తు కాలువలోకి జారిపడితే వాటిని సురక్షితంగా బయటకు తీసుకురావడం కూడా కష్టమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటితో కాలువ నిండిన సమయంలో ఇలాంటి ఘటన జరిగితే ప్రమాదం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏదీ?

కోట్లాది రూపాయలతో చేపట్టిన భారీ సాగునీటి పథకం పనులను ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పనులు జరుగుతున్న సమయంలో అధికారులు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి ఉంటే నాసిరకం పనులు జరిగేవి కావని వారు అంటున్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యత, కాంక్రీట్ మిశ్రమం, ఫ్లోరింగ్ మందం, గట్టు పటిష్ఠత తదితర అంశాలను పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొంటున్నారు.

కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

నిర్మాణం పూర్తయిన కొద్దిరోజులకే పనులు దెబ్బతినడం వల్ల ప్రజాధనం వృథా అయ్యే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం పనులు చేపట్టిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడంతోపాటు.. దెబ్బతిన్న ప్రాంతాల్లో మళ్లీ నాణ్యమైన పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం పైపై మరమ్మతులు చేసి చేతులు దులుపుకోకుండా మొత్తం కాలువ నిర్మాణ నాణ్యతను పరిశీలించాలని కోరుతున్నారు.

జిల్లా అధికారుల సమక్షంలో తనిఖీ చేయాలి

సీతారామ కాలువ పనులను జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి కాంక్రీట్ నమూనాలు సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు తేలితే సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు పర్యవేక్షణలో విఫలమైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజాప్రతినిధులపై ఆరోపణలు

కాంట్రాక్టర్ల వద్ద నుంచి కొందరు ప్రజాప్రతినిధులు శాతం మేరకు ప్రయోజనాలు పొందుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ కాలేదు. దీనిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రాజెక్టు రైతులకు వరమా.. సమస్యల పుట్టా?

సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుతుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే కాలువ నిర్మాణంలోనే నాణ్యత లోపాలు బయటపడటంతో ప్రాజెక్టు భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఉపయోగపడాల్సిన కాలువ నిర్మాణ లోపాలతో సమస్యలకు కారణం కాకూడదని అంటున్నారు.
ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఏన్కూర్ మండల పరిధిలోని సీతారామ కాలువ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. పది రోజుల నీటి ప్రవాహానికే ధ్వంసమైన సైడ్ సీసీ పనులకు కారణాలను గుర్తించి, నాసిరకం నిర్మాణం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వర్షాలు, నీటి ప్రవాహం మరింత పెరిగేలోపు దెబ్బతిన్న కాలువ గట్లు, సైడ్ ఫ్లోరింగ్‌ను నాణ్యమైన పనులతో పునర్నిర్మించాలని, లేకపోతే భవిష్యత్తులో రైతుల పంటలకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి..



- తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలు, కూరగాయలకు ప్రాధాన్యం...
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు..
- నెల రోజుల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యంలో పురోగతి కనిపించాలి: కలెక్టర్ అంకిత్...

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం సింగభూపాలెం, వేపలగడ్డ గ్రామాల్లో ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు.
సింగభూపాలెం చెరువును పరిశీలించిన కలెక్టర్ ప్రస్తుతం 14.5 అడుగుల నీరు ఉన్నట్లు తెలుసుకున్నారు. ఈ చెరువు కింద 2,200 ఎకరాల ఆయకట్టు ఉందని అధికారులు తెలిపారు. వరికి బదులుగా పెసర, కూరగాయల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో 600 ఎకరాల్లో కూరగాయలు, 300 ఎకరాల్లో పెసర సాగవుతున్నట్లు అధికారులు వివరించారు.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ రెండో విడత ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధి చేకూరేలా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. గ్రామంలో 220 దరఖాస్తులు రాగా 92 దరఖాస్తుల సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారు.
మిషన్ భగీరథ కింద రూ.49 లక్షలతో నిర్మిస్తున్న సంప్ పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
జెడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్ పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ నెల రోజుల్లో తెలుగు, ఇంగ్లీష్, గణితంలో స్పష్టమైన పురోగతి కనిపించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.
వేపలగడ్డలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ క్రీడా పోటీలను పరిశీలించారు. వంటగదిలో ఆహార నాణ్యతను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని ఆదేశించారు.

## మిర్యాలగూడ చేనేత సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి** :మిర్యాలగూడ చేనేత సహకార సంఘం పాలకమండలి ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం ఏఓ (అసిస్టెంట్ ఆఫీసర్) అధికారికంగా విడుదల చేశారు. ఏఓ చేతుల మీదుగా నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లైంది. ఈ కార్యక్రమంలో ఏఓ తో పాటు చేనేత సహకార సంఘం మేనేజర్, ప్రస్తుత (పాత) పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత సంఘం సభ్యులు ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## జూనియర్ లెక్చరర్ వేతనం 42,000కు పెంచాలి



**ఆగస్టు 13 (సీ కే న్యూస్) చేగుంట** తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి జూనియర్ లెక్చరర్ల గౌరవ వేతనాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 42,000కు పెంచి తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గెస్ట్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు రాంపూర్ సయ్యద్ నవాజుద్దీన్ కోరారు. ఎన్నో సంవత్సరాలుగా అతిథి అధ్యాపకులు అంకితభావంతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నారని తెలిపారు. తక్కువ గౌరవ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం అత్యంత కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.
?నిత్యావసరాల ధరలు, పిల్లల విద్య, వైద్యం, కుటుంబ ఖర్చుల భారంతో వేలాది అతిథి అధ్యాపకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే గురువులే తమ కుటుంబ భవిష్యత్తు కోసం ఆందోళన చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని గౌరవ వేతనాన్ని 42,000కు పెంచే నిర్ణయాన్ని ఇక ఆలస్యం చేయరాదని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి తీసుకునే ఒక్క సానుకూల నిర్ణయం వేలాది అతిథి అధ్యాపకుల కుటుంబాల్లో కొత్త ఆశను నింపుతుందని, వారి సేవలకు తగిన గౌరవం, ఆర్థిక భరోసా కల్పించాలని వారు కోరారు.

# గ్రామ ప్రజలందరిని చల్లగా చూడు తల్లి.....

శ్రావణ మాస బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి :** మిర్యాలగూడ మండలం తకెళ్లపాడు గ్రామంలో నిర్వహించిన శ్రావణ మాస బోనాల మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు శ్రావణ మాస బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు, నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు గ్రామంలో ఆధ్యాత్మికత, ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగిస్తూ ఇలాంటి పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు..



## అభివృద్ధి ప్రణాళికా, రూప కల్పన, అమలుపై జిపిడిపి గ్రామసభ....

- గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్.పంచాయతీ సెక్రటరీ సుభావతి.



**మల్దకల్ ఆగస్టు 13:** మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ సమావేశం నిర్వహించారు. సమావేశాలో గ్రామ అభివృద్ధి ప్రణాళికా, రూప కల్పన, అమలుపై చర్చించి. ముందుగా శుభ్రత, పరి శుభ్రత కింద సీసీ రోడ్లు, మురికి కాల్వలు నిర్మించడంతో పాటు మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు,తీర్మానం, చేయడం జరిగింది.

ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పనిచేస్తున్న వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తమ విధులను క్రమంగా నిర్వర్తిస్తూ, అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు పని చేయాలనీ గ్రామ సర్పంచ్ చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, వెటర్నరీ రాము, పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామస్తులు,యువకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలను కాపాడండి

- రోడ్డును మరమ్మత్తులు చేయండి
- ఆర్ అ బి ఏఈ కలిసిన సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



**ఆగస్ట్ 13 (సీ కే న్యూస్) చేగుంట :** పులిమామిడి గ్రామం నుండి నార్లపూర్ కు వెళ్ళే రోడ్డు మరమ్మతులు చేయాలని పులిమామిడి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ ఈఈ కి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు పరిస్థితి బాగోలేదని, గుంతల మయంగా మారడంతో, తరచు వాహనదారులు పడిపోతున్నారని, రోడ్లు బాగుంటే ప్రజలు తన గమ్యాన్ని చేరుకుంటారానీ అన్నారు, ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే చొరవ చూపి,పులిమామిడి గ్రామం నుండి నార్లాపూర్ కు రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు అధికారులను కోరారు,

## సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం- యూఎస్పీసీ.

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 13,** భద్రాచలం: విద్యారంగం, ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని యూఎస్పీసీ నాయకులు మునిగడప రామాచారి, సోడె విజయకుమార్ తెలిపారు. యూఎస్పీసీ రెండో దశ పోరాటంలో భాగంగా భద్రాచలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి, తహసీల్దార్ ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు.

ఉపాధ్యాయ ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదన్నారు. పీఆర్సీ అమలు, ఆరు డీఏల మంజూరు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఉద్యోగుల



బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

సుమారు 29 సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29న హైదరాబాద్‌లో భారీ నిరసన నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 'చలో అసెంబ్లీ' చేపడతామని హెచ్చరించారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత వ్రాత పుస్తకాల పంపిణీ



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** వాజేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇస్తున్న... ఉచిత నోటు పుస్తకాలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కె .విజయకుమార్ బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు,

రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని ప్రిన్సిపాల్ అన్నారు, ఉచిత పాఠ్యపుస్తకాలతోపాటు ఈ ఏడాది నుండి ఉచిత నోటు పుస్తకాలు ఇస్తున్నామని, త్వరలో పుస్తకాల బ్యాగులు, యూనిఫామ్స్, కూడా అందిచ నున్నట్టు ఆయన పేర్కొన్నారు,

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ ఇస్తున్న ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఉత్తమమైన చదువులు చదివి ప్రయోజకులు కావాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమతి రేణుక చౌదరి గఎంపీ =ూ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకురాలి పుట్టినరోజు వేడుకలు జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో



**మధిర ఆగస్టు 13(సికె న్యూస్) ప్రతినిధి**

మధిర లో ప్రజాసేవే పరమావధిగా.. పేదల పట్ల ఆప్యాయతగా నిలిచే రేణుక చౌదరి పుట్టినరోజు సందర్భంగా మధిరలో ఘనంగా

జవ్వాజిఆనందరావు ఆఫీసులో వారి మిత్రబృందం కేక్ కట్ చేసి ఫోన్లో రేణుక చౌదరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు

మధిరలో ఆదరణ అనాధాశ్రమంలో వృద్ధులకు వికలాంగులకు నిత్యావసర సరుకులు, పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.

. ఆర్కే అనాధాశ్రమంలో 30 మంది వృద్ధులకు మానసిక వికలాంగులకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు.

రేణుక చౌదరి సేవా స్ఫూర్తి.. మరెందరికో ఆదర్శం అని జవ్వాజి ఆనందరావు మాట్లాడుతూ రేణుకమ్మ సేవాస్ఫూర్తి మరెందరకో ఆదర్శం శ్రీమతి రేణుకా చౌదరి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని పేదల పాలిట పెన్నిధి అని మరియు మరిన్ని ఉన్నత ఉన్నత పదవులు అధిరోహించాలి అని దేవుని ఆశీస్సులు ఆమెకి మెండుగా ఉండాలని మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు జవాజి ఆనందరావు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు, మండల నాయకులు ఆవులు గురుబ్రహ్మం, జిల్లేపల్లి ప్రసాద్ సత్యనారాయణ రెడ్డి మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు.

# ఏడాది నిండని కార్పొరేషన్‌ను చిదిమేయొద్దు.

- డీపీఆర్ టెండర్లలో పూర్తి పారదర్శకత.. రూ.9.60 కోట్ల అవినీతి ప్రచారం అబద్ధం...
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు...

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13,** అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు కొత్తగూడెం కార్పొరేషన్‌ను అర్హత సాధించేలా చేశామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రూ. 600 కోట్ల అంచనా అభివృద్ధి పనులకు డీపీఆర్ టెండర్ 1.6 శాతానికి ఖరారైతే రూ. 9.60 కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయడం అవాస్తవమన్నారు. ప్రజల్లో అపోహలు తొలగించేందుకే ఆఫ్‌లైన్ విధానాన్ని రద్దు చేసి ఆన్‌లైన్ టెండర్లకు ఆదేశించామని చెప్పారు. 0.5 శాతం లేదా అంతకంటే తక్కువకు డీపీఆర్ చేసేందుకు సామర్థ్యం ఉన్నవారు టెండర్లలో పాల్గొనవచ్చన్నారు.

ఆరు నెలల పసికందులాంటి కొత్తగూడెం కార్పొరేషన్‌ను అభివృద్ధి చేయకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. నిధులు విడుదల కాకముందే కోట్ల



రూపాయల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచించారు.

అవినీతి, అక్రమాలకు పాల్పడిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరైనా క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో రహదారులు, డ్రైనేజీలు, విద్య, క్రీడా ప్రాంగణాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో స్తంభంపై నుంచి పడిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్

- ఏన్కూరు మండలం తిమ్మారావుపేటలో ఘటన..
- విద్యుత్ అధికారుల తీరుపై కుటుంబ సభ్యుల ఆందోళన




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 13 2026:** ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో వీధి దీపాల ఏర్పాటు సందర్భంగా విద్యుత్ ప్రమాదం చోటుచేసుకుంది. ఎర్రబోడు తండాకు చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మోహన్ విద్యుత్ స్తంభంపై పనిచేస్తుండగా ఒక్కసారిగా లైన్ ఆన్ కావడంతో ప్రమాదానికి గురై కిందపడినట్లు సమాచారం.

తిమ్మారావుపేట పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో సెంటిమేరి పాఠశాల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ నుంచి ఎల్‌సీ (లైన్ క్లియర్) తీసుకున్నట్లు తెలిసింది. వీధి దీపాల పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయాలని ముందుగానే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లు గ్రామపంచాయతీ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే తిమ్మారావుపేట పంచాయతీలో వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించి సుమారు రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని వాట్సాప్ గ్రూపుల్లోనూ సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

అయితే ఎల్‌సీ ఇచ్చిన అనంతరం విద్యుత్ లైన్‌ను తిరిగి ఆన్ చేయడంతో స్తంభంపై ఉన్న మోహన్‌కు విద్యుత్ షాక్ తగిలినట్లు సమాచారం. దీంతో అదుపుతప్పి స్తంభంపై నుంచి కిందపడటంతో నడుముకు తీవ్ర గాయమైనట్లు తెలిసింది. వెంటనే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. కాగా, ప్రమాదానికి విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ మోహన్ కుటుంబ సభ్యులు, సర్పంచ్ ఆధ్వర్యంలో తిమ్మారావుపేట విద్యుత్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహిస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎల్‌సీ తీసుకున్న సమయంలో విద్యుత్ సరఫరా ఎలా పునరుద్ధరించబడిందనే అంశంపై అధికారులు విచారణ జరిపితే ప్రమాదానికి దారితీసిన కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. పూర్తి వివరాలు అధికారుల విచారణ అనంతరం తెలియాల్సి ఉంది.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి -యూఎస్ పి సి



**ఆగస్ట్ 13 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల్ ఉపాధ్యాయులు సంఘ సభ్యులు తాసిల్దార్ కి వివరాలకు వెళితే, ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం చేగుంట తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేసి, అనంతరం తాహసిల్దార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూఎస్పిసి జిల్లా నాయకులు బి. విఠల్ రెడ్డి,పి.నగేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యా శాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి 15% నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

ప్రాథమిక విద్యకు నష్టదాయకమైన జిఓ 25 ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూఎస్పిసి నాయకులు రాజేంద్రప్రసాద్,దాసరి ప్రభాకర్ నరసింగారావు, బాల పోచయ్య, మణి రామ్, దామోదర్, యాదగిరి, సుధాకర్ రెడ్డి రఘుపతి, శ్రీనివాస్,ఎంవి సురేందర్, శ్రీనివాస్ ధనుంజయ్, జగదీష్, ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు .

## ఉట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్లేట్లు, పండ్లు పంపిణీ

- ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారుడు సాయి ప్రసన్న చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం



**నల్గొండ జిల్లా సీకే జిల్లా ప్రతినిధి :** మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామం లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ మేడ సురేందర్ రెడ్డి సుచరిత దంపతుల సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవి, కుమారుడు సాయి ప్రసన్న రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ అభివృద్ధికి మా నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పక చేయడం జరుగుతుందని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. దాత మేడ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు .అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే సతీమణి మాధవి కుమారుడు సాయి ప్రసన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీమా, గ్రామ కార్యదర్శి రాధ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొంగరాల కిరణ్, వార్డు సబ్యులు జానయ్య, అయోధ్య, లక్ష్మమ్మ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బట్టు వెంకన్న, షాబుద్దీన్, బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సంజీవ, ప్రసాద్, వీరబాబు, మేధా ఫౌండేషన్ ఫౌండర్స్ నాగరాజు, వేణు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాలయ్య గౌడ్ దశదిన కర్మలో పాల్గొన్న.

వలిగొండ మండలం ఉద్యమకారులు.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 13. వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల విశ్రాంత ఉద్యోగి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించారు గురువారం ఆయన దశదిన కర్మ సంతాప సభలో ఉద్యమకారులతోపాటు పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఉద్యమకారుల తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు,ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ పబ్బు బాలనరసింహ గౌడ్ ఉద్యమకారులు జోగు అంజయ్య సాయిని యాదగిరి శీలం స్వామి మారగోని శ్రీనివాస్ గౌడ్ కొండూరు సత్తయ్య గౌడ్ పబ్బు స్వామి పబ్బు నరసింహ మాజీ సర్పంచ్ గంధ మల్ల దానయ్య,గంధ మల్ల గోపాల్ గంద మల్ల నరసింహ గంద మల్ల బ్రహ్మయ్య ,సి కె న్యూస్ జిల్లా స్టాపర్ గోలనుకొండ బాలయ్య, బంధుమిత్రులు అభిమానులు కూతుర్లు అల్లుండ్లు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# మధిరలోగురు పౌండేషన్ చైర్మన్ కొత్తపల్లి గురు ప్రసాద్ జన్మదిన వేడుకలు



మధిర ఆగస్టు 13(సి కె న్యూస్) ప్రతినిధి మధరలో ఆదరణ ఫౌండేషన్ ఆశ్రమంలో లో కొత్తపల్లి గురు ప్రసాద్ కేక్ కట్ చేసి వృద్ధులతో ఆప్యాయతగా పలకరిస్తూ వారికి పండ్లు పాలాలను అందించారు, మరియు ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో అక్కడ ఉన్న పేషెంట్లకు పలు రకాల పండ్లు బ్రెడ్లు అందిస్తూ పేషంట్లతో వాళ్లు ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు తెలియజేశారు. వారితోపాటు ఫౌండేషన్ సభ్యులు, కొత్తపల్లి గురుప్రసాద్, ఎల్లంకి బాబురావు, ప్రదీప్ దోర్నాల, పగిడిపల్లి కాశీ రావు, రాయబారపు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన లంబాడి బిడ్డ కానిస్టేబుల్ సాయికుమార్ మృతిసమగ్ర దర్యాప్తు జరపాలి.

లంబాడి హక్కుల పోరాట సమితి చింతలపాలెం మండల కమిటీ డిమాండ్



చింతలపాలెం సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు. ఈనెల 11 వ తారీకు రాత్రి హైదరాబాద్ రాజధాని నగరంలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ నందు హత్యకు గురైన గిరిజన లంబాడి బిడ్డ కానిస్టేబుల్ సాయికుమార్ మరణం లంబాడి జాతికి తీరనిలోటని లంబాడి హక్కుల పోరాట సమితిమరియు బంజారా సంఘాల కోఆర్డినేషన్ నాయకులు ధరవుతు నరసింహ నాయక్ ఆవేదన వ్యక్తం చేసినారు స్థానిక చింతలపాలెం మండల కేంద్రంలో లంబాడి బంజారా సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో అతను మాట్లాడుతూ ఈనెల 11 వ తారీకు రాత్రి తోటి పోలీసు మరియు అధికారుల బలం మరణానికి పాల్పడిన లంబాడి బిడ్డ కానిస్టేబుల్ సాయికుమార్ మృతి పై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి కఠినంగా శిక్షించాలని అతని డిమాండ్ చేసినారు ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లంబాడి బంజారా వర్గానికి చెందిన రైతులపై మరియు ఉద్యోగులపై మహిళలపై దాడులు అధికమై లంబాడి హక్కులను కోల్పోతున్నారనికాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో గుణపాఠం చెప్తామని లంబాడి ప్రజల ఉద్యోగులు మహిళలు రైతులే లక్ష్యంగా దాడులు కొనసాగించే కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే మూల్యం చెల్లించక తప్పదని అతను హెచ్చరించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షాత్తు ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లోనే దౌర్జన్య బలవంత మరణానికి పాల్పడిన లంబాడి ముద్దుబిడ్డ సాయికుమార్ విషయంలో జాతీయ ఎస్టీ కమిషన్ రాష్ట్ర ఎస్ఎస్సి కమిషన్లు కేసును సుమోటోగా తీసుకోవాలని అతని కోరినారు

మరియు తక్షణం సాయికుమార్ కుటుంబంలో గ్రూప్ ఫోర్ ఉద్యోగం మరియు ఐదు కోట్ల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేసినారు

ఈ సమావేశంలో సంఘాల ముఖ్య నాయకులు బి కుమార్ నాగరాజు కోటేశ్వరరావు శ్రీకాంత్ పాల్గొన్నారు

# సాగర్ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువులను కుంటలను నింపాలి

పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



గరిడేపల్లి సికె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులలో ఒక నాగార్జునసాగర్ తప్ప మిగతా ప్రాజెక్టులన్నీ నిండి సాగుకు నీటిని విడుదల చేస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకుని సాగర్ ఆయకట్టు పరిధిలోని చెరువులను కుంటలను నింపాలనే సోయి లేకపోవడం బాధాకరం అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగర్ ఆయకట్టు లోని చెరువులను, కుంటలను నింపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తాసిల్దార్ శ్రవంతి గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు పరిధి లో భూగర్భ జలాలు ఎన్నడూ లేనంత విధంగా పడిపోయినాయని, ఆయకట్టు పరిధిలో రైతులు చాలా మంది చెరువులు కుంటలు బావులు బోర్ల కింద సాగు చేసుకున్నారని,భూగర్భ జలాలు తగ్గి పోయినందున వేసిన పంటలు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని,

త్రాగు నీటికి కూడా ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున, శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకొనచెరువులను,కుంటలను నింపితే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే చెరువు కుంటలను నింపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కృష్ణానది పరిధిలోని ప్రాజెక్టులన్ని నిండి పై ప్రాజెక్టుల వారు సాగుకు నీటిని విడుదల చేస్తున్నందున,మనకు కనీసం చెరువులను కుంటలను నింపాలని కోరుకోవడం,

వింత కోరిక ఏమి కాదని ఇది మన హక్కుఅని ఆయన అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర పాలకులకు దీటుగా తెలంగాణ రైతుల హక్కులను కాపాడాలని వారి బాగోగులు చూడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి,చెవ్వ ఎంకన్న, తిరగమల్ల కిరణ్,పోకల ఆంజనేయులు,కుందూరు వెంకటరెడ్డి, జొన్నలగడ్డ తిరపయ్య, షేక్ సుభాని,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో మళ్లీ ఎన్నికల కలకలం..!

కౌన్సిలర్ పదవికి అనర్హత వేటు పడేనా..?




సి కే న్యూస్ వర్ధన్నపేట : మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ సిలివేరు కుమారస్వామి ఎన్నికపై వివాదం నెలకొంది. ప్రభుత్వ రేషన్ డీలర్గా కొనసాగుతున్న వ్యక్తి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్గా ఎన్నికయ్యారంటూ కాంగ్రెస్ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ లాభదాయక పదవిలో ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని వారు పేర్కొన్నారు.

**రేషన్ డీలర్గా ఉంటూ కౌన్సిలర్గా..**

తెలంగాణ మున్సిపల్ చట్టం--2019, భారత రాజ్యాంగంలోని 243-ఎ అధికరణ ప్రకారం ప్రభుత్వ ఆధీనంలోని లాభదాయక పదవిలో ఉన్న వ్యక్తి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడంపై నిబంధనలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రేషన్ డీలర్గా కొనసాగుతున్న సిలివేరు కుమారస్వామి ఎన్నికల సమయంలో ఆ పదవిలోనే ఉన్నారని ఆరోపించారు.

**అధికారులకు ఫిర్యాదు**

కౌన్సిలర్పై విచారణ జరిపి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమగ్రంగా విచారణ చేయాలని కోరారు.

**అనర్హత వేటు పడితే..**

అధికారుల విచారణలో ఆరోపణలు నిజమని తేలి, ఎన్నికల నిబంధనల ప్రకారం అనర్హత వర్తిస్తే 11వ వార్డు కౌన్సిలర్ పదవి రద్దయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే ఖాళీ అయిన స్థానానికి మళ్లీ ఉప ఎన్నిక నిర్వహించాల్సి రావచ్చని స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. విచారణ అనంతరం వెలువడే అధికారిక నిర్ణయంపై 11వ వార్డు రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# కొందుర్గ్ ఎంపీపీ నిధులపై కలకలం...!

- ప్రైవేట్ వ్యక్తులు డ్రైవర్ పేరుతో ప్రభుత్వ సొమ్ము విత్డ్రా చేశారా...?
- నిధుల అక్రమ విత్డ్రాలపై సమగ్ర విచారణ జరపాలి,
- బిల్లులు వౌచర్లు బ్యాంకు లావాదేవీలను పరిశీలించాలి,
- అక్రమాలు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి,
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ,



షాద్ నగ నియోజకవర్గ సి.కె న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 13: కొందుర్గ్ మండల ప్రజా పరిషత్లో ప్రభుత్వ నిధుల వినియోగం విత్డ్రాలపై తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా డ్రైవర్ పేరుతో సైతం విత్డ్రా చేసినట్లు ఆధారాలు ఉన్నాయని ఎమ్మార్పీఎస్ కొందుర్గ్ మండల అధ్యక్షుడు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ ఆరోపించారు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**ప్రజా సొమ్ము వినియోగంపై ప్రశ్నలు**

ప్రభుత్వం మండల పరిధిలోని ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కేటాయించే నిధులను నిర్దేశించిన నిబంధనల ప్రకారమే ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆనంద్ మాదిగ అన్నారు అయితే కొందుర్గ్ మండల ప్రజా పరిషత్లో నిధుల విత్డ్రాల విషయంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు ప్రభుత్వ నిధులను ఎవరెవరి పేర్లపై విత్డ్రా చేశారు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఎందుకు విత్డ్రా చేయాల్సి వచ్చింది డ్రైవర్ పేరుతో నిధులు ఎందుకు తీసుకున్నారు ఆ నిధులను ఏయే పనులకు వినియోగించారు అనే అంశాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందన్నారు.

**బ్యాంకు లావాదేవీలపై దృష్టి సారించాలి**

నిధుల విత్డ్రాకు సంబంధించిన బ్యాంకు స్టేట్మెంట్లు చెక్కులు బిల్లులు వౌచర్లు తీర్మానాలు పనుల వివరాలు తదితర రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆయన కోరారు ప్రభుత్వ నిధులు నిజంగా ప్రజా అవసరాలకే ఖర్చయ్యాయా లేక నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారా అన్నది విచారణ ద్వారా తేల్చాలని అన్నారు.

**అక్రమాలు తేలితే చర్యలు తప్పవు**

ప్రజల పన్నుల ద్వారా సమకూరే ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం తీవ్రమైన విషయమని ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ అన్నారు ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిధుల దుర్వినియోగం లేదా అక్రమ విత్డ్రాలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత అధికారులు సిబ్బంది ఇతర బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర ఆడిట్ నిర్వహించాలని ఆయన కోరారు ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత తీసుకురావడంతో పాటు ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు ఈ ఆరోపణలపై అధికారుల వివరణ విచారణ ఫలితాలు వెలువడాల్సి ఉంది.

# మొదటి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మోహన్ రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో కె. యస్ ఫంక్షన్ హాల్ నందు బజరంగ్దళ్ సభ్యుడు భాస్కర్ కుమార్తె మొదటి జన్మదిన సందర్భంగా నాయకులు మోహన్ రెడ్డి చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ తుమ్మల నరసింహులు యాదవ్, మురళి శ్రీను ముదిరాజ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, నాయకులు నవీన్ రెడ్డి, రామాంజనేయులు, ఫయాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి భరోసా,

అనారోగ్యంతో బాధపడుతున్న పెంట్యాకు రవీందర్ యాదవ్ పరామర్శ,



షాద్ నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి,ఆగస్టు 13: ఫరూఖ్నగర్ మండలం గిరాయిగుట్ట తండా గ్రామ పరిధిలోని నాగర్లగడ్డ తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నేనావత్ శ్రీను తండ్రి పెంట్యా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై.రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు ఈ సందర్భంగా పెంట్యా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు పెంట్యా త్వరగా కోలుకోవాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్,మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,సర్పంచ్ గీత వీరేశం,మాజీ సర్పంచులు చంద్రశేఖర్,మచ్చేందర్, నాయకులు రాయికల్ వెంకట్ రెడ్డి, కంది యాదయ్య గౌడ్,కిషన్ నాయక్, రమేష్ నాయక్,హనుమంతు,ఫుల్యా, శ్రీధర్, శ్రీకాంత్,రాజు తదితరులు ఉన్నారు.

# జే.ఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ, విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో ప్రతిభ




సి కె న్యూస్ ఆగస్టు 13 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ఎం.జే.ఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ, సుమన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకను ఎంతో ప్రతిష్టాత్మకంగా'గిన్నిస్ వరల్డ్ రికార్డ్, నిర్వహించారు.తైక్వాండో క్రీడా రంగంలో సరికొత్త చరిత్ర సృష్టిస్తూ, ప్రపంచ స్థాయిలో నిలిచిపోయేలా'గిన్నిస్ వరల్డ్ రికార్డ్' సాధించేందుకు నిర్వహించినట్లు 30 సార్లు గిన్నిస్ రికార్డు సాధించిన గ్రాండ్ మాస్టర్ ఎం.జయంత్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ 9 న ఉదయం 7 నుండి 10 గంటల వరకు హైదరాబాద్లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ భారీ 'లార్జెస్ట్ తైక్వాండో లెసన్' రికార్డు ప్రయత్నం జరిగిందని తెలిపారు. తైక్వాండో క్రీడలోని క్రమశిక్షణ, ఐక్యత, మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను ప్రపంచానికి చాటిచెప్పడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. ఈ ప్రదర్శనలో,మాస్టర్,ఇక్బాల్ హుస్సేన్, విద్యార్థులు ఎండీ.నహ్యాన్ హుస్సేన్, అర్ఫా,మహరీన్,నిషాత్, త్రిషికా,శరణ్య.గద్దె, లార్జెస్ట్ తైక్వాండో లెసన్' పాల్గొని ప్రతిభ చూపించారు. వీరిని మాస్టర్.ఖలీల్,మాస్టర్.గజేందర్, మాస్టర్.ఆశిష్,తనేజా,మాస్టర్.శ్రీకాంత్,సారా,సంధ్య.గద్దె, విజయ,కృష్ణ.గద్దె విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ చారిత్రాత్మక ఘట్టంలో సుమారు 500 మందికి పైగా క్రీడాకారులు ఒకే వేదికపైకి వచ్చి తమ ప్రతిభను ప్రదర్శించారని చెప్పారు.

# హఫీజ్ పేట్ డివిజన్ లో ఘనంగా "హర్ ఘర్ తిరంగా యాత్ర"




ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా,
శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్‌లో,
=.నా బ్రదర్స్ షోరూం ఎదురుగా చౌరస్తా నుండి హుడా కాలనీ ఎక్స్ప్రెజ్ స్టేషన్ వరకు,
హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీ కైతాపురం జితేందర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,హర్ ఘర్ తిరంగా కన్వీనర్, డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,
రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపుతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలి"
దేశ ఐక్యత కోసం,ధర్మం కోసం, జాతీయ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రతిఒక్కరు చేయాలి అని ప్రధాని మోదీ గారు పిలుపునిచ్చారు అని అన్నారు,
ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు,నాజ మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి గారు,బీజేపీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు కలివెముల మనోహర్ , బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరసింహ రావు , బీజేపీ నాయకులు రాజశేఖర్ , మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రవి గౌడ్, శ్రీధర్ రావు , బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆళ్ల వరప్రసాద్, బీజేపీ నాయకురాలు పార్వతీ , బీజేపీ నాయకులు పవన్ , సురేష్ కురుమ, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్ , మారెళ్ల వెంకటేశ్వర్లు ,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో , రాజు యాదవ్, బీజేపీ నాయకులు మోహన్ ముదిరాజ్ , శేఖర్ ముదిరాజ్ , రామ్ రెడ్డి , రామచంద్ర యాదవ్ , అశోక్ ముదిరాజ్ , కృష్ణ కాంత్ , నాగేష్ ,
వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రైవేట్ కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి ఉమ్రా యాత్రకు బయలుదేరిన బృందం



**షాద్నగర్ నియోజకవర్గం సీ కే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 13**
శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి పవిత్ర ఉమ్రా యాత్రకు బయలుదేరిన యాత్రికుల బృందం బయలుదేరింది..
అల్-మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 42 మంది యాత్రికులు మక్కా, మదీనా పర్యటనకు పయనమయ్యారు..
తాండూరు, వికారాబాద్, కర్నూలు, వరంగల్, హైదరాబాద్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన యాత్రికులు ఈ బృందంలో ఉన్నారు..
ఆగస్టు 13న ప్రారంభమైన యాత్రలో భాగంగా ముందుగా మదీనా మునవ్వరకు చేరుకుని ఏడు రోజులపాటు బస చేయనున్నారు..
మస్జిద్-ఎ-ఖుబా, సప్త మసీదులు, జంగ్-ఎ-ఉహద్ తదితర పవిత్ర ప్రదేశాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు, జియారత్‌లు నిర్వహించనున్నారు..
అనంతరం మక్కా ముకర్రమాకు చేరుకుని ఏడు రోజులపాటు పవిత్ర స్థలాలను దర్శించుకోనున్నారు..
జోరానా మసీదు నుంచి ఉమ్రా నిర్వహించడంతో పాటు.. అరఫా, ముస్దలిఫా, మికాత్ ప్రాంతాలను సందర్శించనున్నారు..
తాయిఫ్ పర్యటనలో భాగంగా మిఖాత్ ఖర్నే మనాజిల్, బనూ సాద్ తదితర చారిత్రక ప్రదేశాలను కూడా దర్శించుకోనున్నారు..
అలాగే మైదాన్-ఎ-బద్ర్, బీర్-ఎ-రోహా, బీర్-ఎ-షిఫా, జబ్లే మలాయికా వంటి పవిత్ర ప్రదేశాలను సందర్శించనున్నారు..
పవిత్ర మక్కా, మదీనాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేయడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని యాత్రికులు తెలిపారు..
ఉమ్రా యాత్రకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు.. వీసా ప్రక్రియలో సహకరించిన అల్-మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకులకు యాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు.
పవిత్ర ఉమ్రా యాత్రను పూర్తి చేసుకుని ఆగస్టు 27న యాత్రికులు తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు..
దైవచింతనతో పవిత్ర యాత్రకు బయలుదేరిన 42 మంది యాత్రికులతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 విజయవంతానికి కేంద్రం సంపూర్ణ సహకారం

- అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం: మంత్రి వాకిటి శ్రీహరి
- డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించేందుకు అనుమతించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి



**సి కె న్యూస్ ప్రతినిధి** తెలంగాణలో నిర్వహించనున్న 8వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయా తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలోని రాష్ట్ర క్రీడా ప్రతినిధి బృందం గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయాను ఆయన కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.
ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, పటిష్టమైన క్రీడా మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతులు కలిగిన తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు ఆతిథ్యం ఇవ్వడానికి అన్ని విధాలా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.
డిసెంబర్ 11 నుంచి 23 వరకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహించేందుకు అనుమతించాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి రాసిన లేఖను మంత్రి వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా అందజేశారు.
ముఖపాల్గొన్నారు ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడా పోటీలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తోందని కేంద్ర మంత్రికి వివరించారు. తెలంగాణకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
క్రీడా పోటీల విజయవంతమైన నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.

**క్రీడా మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**
తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులు ఇప్పటికే దృష్టి సారించారని మంత్రి తెలిపారు. క్రీడా వేదికలు, మౌలిక సదుపాయాలు, క్రీడాకారులకు అవసరమైన వసతులు, ఇతర ఏర్పాట్లపై అధికారులు సమగ్రంగా పనిచేస్తున్నారని వివరించారు.
ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను మునుపెన్నడూ లేని విధంగా ఘనంగా నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర క్రీడా సామర్థ్యాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ప్రతినిధి బృందం కేంద్ర మంత్రికి వివరించింది.

**కేంద్రం సంపూర్ణ సహకారం**
కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయా మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 విజయవంతానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ నుంచి సంపూర్ణశీ సహకారం అందిస్తామని తెలిపారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సమిష్టిగా కృషి చేసి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర క్రీడా ప్రతినిధి బృందానికి సూచించారు.
తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, దేశవ్యాప్తంగా యువ క్రీడాకారులకు మరింత మెరుగైన వేదికను కల్పించే అవకాశం ఏర్పడుతుందని ప్రతినిధి బృందం పేర్కొంది.
ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు ఉపాధికాంతులు..



- అర్హత గల వారికి ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్..
- ఆగస్టు 15 నుంచి దరఖాస్తుల ఆహ్వానం..
- సెప్టెంబర్ 15 కు చివరి తేదీ..
- అర్హులు దీనిని సద్వినియోగం చేసుకోవాలి..
- షాద్ నగర్ నియోజకవర్గానికి వెయ్యి కుట్టు మిషన్లు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు తరలిరావాలని పిలుపు

**షాద్నగర్ నియోజకవర్గ సి.కే న్యూస్ ప్రతినిధి ఆగస్టు 13**
:కుట్టు పనిలో ప్రావీణ్యత ఉన్న నిరుపేద బీసీ మహిళలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం తాజాగా ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల ఉపాధి ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా బీసీ లో అర్హత ఉన్న మహిళల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఇందులో భాగంగా

**షాద్ నగర్ నియోజకవర్గానికి వెయ్యి కుట్టు మిషన్లు**
మంజూరయ్యాయని తెలిపారు. వీటిని గ్రామానికి 10 చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కుట్టు పనిలో శిక్షణ పొందిన మహిళలు, కుట్టు పని తెలిసి ఉండి కుట్టు మిషన్ లేని నిరుపేద మహిళలు, టైలరింగ్ వృత్తిలో కొనసాగుతున్న మహిళలకు వీటిని అందజేయనున్నట్లు తెలిపారు. అయితే బీసీ మహిళలకు మాత్రమే వీటిని అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు ఆగస్టు 15 నుంచి ప్రారంభమయ్యే దరఖాస్తుల ప్రక్రియ ఆన్లైన్ ద్వారా పూర్తి చేయాలని వివరించారు. సెప్టెంబర్ 15 లోపు తమ దరఖాస్తులను అందజేయాలని వివరించారు. ప్రజలకు నిజాయితీతో కూడిన లబ్ధిని అందజేయగలిగేది ఒక కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం కోసం తీసుకువచ్చిన పథకాలలో ఇది కూడా భాగమని ఆయన స్పష్టం చేశారు.

**రాజధానికి తరలి రండి..**
సంఘసంస్కర్తగా దేశాన్ని మార్చేందుకు కృషిచేసి సబ్బండ వర్గాలలో చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడు జ్యోతిరావు పూలే, ఆయన మార్గంలోనే నడిచిన ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ రాజధానిలో రేపు సాయంత్రం నాలుగు గంటలకు జరగనుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. నియోజకవర్గ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి పూలే అభిమానులు, బీసీ సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఆవిష్కరించే ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిసి మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కానున్నట్లు వివరించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, మండలాల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్, రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాగర్ దొడ్డిలో ఘనంగా గ్రామ సభ: అభివృద్ధి పనులపై సర్పంచ్...

**మల్దకల్ ఆగస్టు 13:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సత్తన్న ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి వివరాల ప్రత్యేక సభను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఇప్పటివరకు జరిగిన ప్రగతి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే మౌలిక వసతుల కల్పనపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సత్తన్న మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సహకారంతో నాగర్ దొడ్డిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ముఖ్య ఆశయమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ నిధులతో పాటు ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనుల వివరాలను ఆమె ప్రజలకు వివరించారు. ప్రతి పనిలోనూ పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.
గ్రామస్తులు తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పంచాయతీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అనంతసాగర్ లో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు,

**ఆగస్టు 13. సీ కే న్యూస్ చేగుంట** చేగుంట : అనంతసాగర్ గ్రామంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ (బిఎంసి) ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ అదేశాల మేరకు ఉపసర్పంచ్ చిక్కుడు స్వామి ఆధ్వర్యంలో గ్రామసభ ను నిర్వహించారు, కమిటీ ఏర్పాటు చేసి కమిటీ ని ఎంపిక చేసారు.
అనంతసాగర్ గ్రామ జిల్లా జిల్లా జీవవైవిధ్య యాజమాన్య కమిటీ చైర్పర్సన్ గా వెంకటేశంగారి శ్రీధర్, సభ్య కార్యదర్శిగా సునంద మహిళ సభ్యురాలు కంబాల నరసమ్మ మ్యాకల కళ్యాణి మ్యాకల రజిత పబ్బరాజు స్వాతి ఎండీ సదక్ పాషా ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# గ్రామ పంచాయతీ భవనం భూమి పూజ...



మల్దకల్ ఆగస్టు 13: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని కుర్తి రావాల్ చెరువు గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శుభ ముహూర్తాన భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

స్థానిక గ్రామ సర్పంచ్ భగవంతు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ పాక రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకత్వం వహించి, శాస్త్రోక్తంగా భూమి పూజ పనులను పూర్తి చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పటేల్ పాక రెడ్డి మరియు సర్పంచ్ భగవంతు మాట్లాడుతూ.. ప్రజాపాలనలో గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఈ నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందేలా ఈ భవనం దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వివరించారు.

గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం నాయకులు మరియు పార్టీ సేవకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏజేఆర్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 13.పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన కంబాల పెల్లి శ్రీమతి శ్రీ పద్మ శంకరయ్య గార్ల కుమార్తె అనూజ నిశ్చితార్థం లో(జీజీ= ఫంక్షన్ నాగిరెడ్డిపల్లి లో పాల్గొన్న ాజీ= ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి అన్న.ద

## బానోత్ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలి.

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ వినతి..



సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 13, విధి నిర్వహణలో విద్యుత్ కరెంట్ ఉచ్చులో చిక్కుకుని మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీవో) బానోత్ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ సభ్యులు పినపాక ఎమ్మెల్యే, వైల్డ్‌లైఫ్ బోర్డు సభ్యుడు పాయం వెంకటేశ్వర్లును కోరారు. ఈ మేరకు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.

అటవీ ప్రాంతంలో విధులు నిర్వహించేందుకు వెళ్లిన నవీన్.. అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చులో చిక్కుకుని మృతి చెందిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సాయం అందించడంతో పాటు కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమంగా విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేస్తున్న వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ సభ్యులు టి.శోభన్, పి.ఎర్రయ్య, జి.బాబురావు, బి.వెంకన్న, నరేష్, హతిరామ్, శరన్, మదన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఇన్‌చార్జిగా చిన్న తిమ్మప్ప బాధ్యతల స్వీకరణ...



గద్వాల నియోజకవర్గం ఆగస్టు 13:జోగులాంబ గద్వాల జిల్లా జనసేన పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన చిన్న తిమ్మప్ప అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన గద్వాల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని చిన్న తిమ్మప్పకు ఘన స్వాగతం పలికారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు జనసేన పార్టీ నాయకులు ఇన్చార్జి చిన్న తిమ్మప్ప పాల్గొన్నారు

## ఏఆర్ ఎస్ఐ దేవదాస్ కి బిజ్వారం గ్రామంలో ఘన స్వాగతం -కన్నీటి వీడ్కోలు...



మల్దకల్ ఆగస్టు 13: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో

ఏఆర్ విభాగం సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ. ఆర్.ఎస్ ఐ గా సుదీర్ఘ కాలం సేవలందించి పదవీ విరమణ పొందిన దేవదాస్ కి బిజ్వారం గ్రామంలో ప్రజలు, పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు స్థానికులు హారతులు పట్టి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జరిగిన వీడ్కోలు సభలో సహచర సిబ్బంది ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. ప్రియమైన అధికారి పదవీ విరమణ పొందుతుండటంతో సహచరులు, గ్రామస్థులు భావోద్వేగానికి లోనై కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన సేవలకు గుర్తింపుగా "జై సెల్యూట్" చేస్తూ ఘనంగా నివాళులర్పించారు. శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

## తిరుమలాపురంలో సమీకృత ఫార్మ్ పాండ్‌కు ముగ్గులు.



రైతులకు వరంగా సమీకృత ఫార్మ్ పాండ్ పథకం.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకానిమండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో సమీకృత ఫార్మ్ పాండ్ పథకం పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో రైతులు చింతల రామారావు, గోదా వెంకన్న పొలాల్లో 12 ఐ 12 మీటర్ల కొలతలతో సమీకృత ఫార్మ్ పాండ్ ఏర్పాటుకు ఈరోజు ముగ్గులు వేశారు.

చింతకాని టెక్నికల్ అసిస్టెంట్ వై. కృష్ణయ్య ఆధ్వర్యంలో స్థల పరిశీలన నిర్వహించి, నిర్ణీత కొలతల ప్రకారం కుంట నిర్మాణానికి అవసరమైన గుర్తులు ఏర్పాటు చేశారు.

సమీకృత ఫార్మ్ పాండ్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని పంటలకు సాగునీటిగా వినియోగించుకోవడంతో పాటు చేపల పెంపకం, పశుపోషణ, కూరగాయల సాగు, పశు గ్రాసం, వర్మీ కంపోస్ట్ వంటి అనుబంధ కార్యకలాపాలను చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ పథకం ద్వారా రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు వ్యవసాయ ఆదాయం పెంచేందుకు అవకాశం ఉంటుందని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పేర్కొన్నారు. రైతులు సమీకృత ఫార్మ్ పాండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, చింతకాని టెక్నికల్ అసిస్టెంట్ వై కృష్ణయ్య, గ్రామ సెక్రెటరీ కొండపల్లి ఉమారాణి, గోగుల నరసింహారావు, మడిపల్లి రామకృష్ణ, బండి లక్ష్మీపతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలి...



నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి...

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్

పెబ్బేరు ఆగస్టు13 (సి కే న్యూస్)ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. పెబ్బేరు పట్టణంలోని ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని, మౌలిక వసతుల ఏర్పాటును అధికారులను అడిగి తెలుసుకున్నారు.కేంద్ర నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.అలాగే, కేంద్రానికి అవసరమైన ఫెన్సింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.కేంద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, నిర్వహణకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీడీ, డీఆర్‌డీఏ, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్, ఏఈ (పంచాయతీరాజ్)మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 4లక్ష రూపాయల ాూజ లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల ద: ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం పరిధిలోని సంగాల గ్రామానికి చెందిన టి. భారతి ఓ/0 టి. సవారన్న మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 4లక్ష రూపాయల ాూజ లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో నాయుకులు జగదీశ్వర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మద్దిలేటి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ ఫ్రాడ్‌లో దంపతులపై కేసు నమోదు,మహిళ అరెస్ట్

- కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.18.50 లక్షలు మోసం చేసిన నిందితులు.
- బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితురాలని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టిన ఇచ్చోడ పోలీసులు.
- ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్






ఆదిలాబాద్ జిల్లా, సికే న్యూస్ ప్రతినిధిఇచ్చోడ మండలం కామగిరి గ్రామానికి చెందిన నక్కల రమణారెడ్డి ఫిర్యాదు మేరకు మోసం చేసిన దంపతులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్ తెలిపారు. ఫిర్యాదుదారుడి సోదరుడు రాజశేఖర్‌రెడ్డికి పరిచయమైన ాూ1 ఉప్పాడి ఏ ఉమ్మడి శంకర్ (49), వారి కుమారులకు కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి ఒక్కొక్కరి నుంచి రూ.10 లక్షల చొప్పున డబ్బులు ఇవ్వాలని కోరాడు. దీంతో బాధితులు విడతల వారీగా మొత్తం రూ.18.50 లక్షలు ఉప్పాడి శంకర్, అతని భార్య లాూ2 ఉప్పాడి ఏ ఉమ్మెడ లావణ్య (40)లికు సంబంధించిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు.

డబ్బులు తీసుకున్న అనంతరం ఉద్యోగాలు ఇప్పించలేకపోయామని, మొత్తం డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పి కేవలం రూ.1 లక్ష మాత్రమే తిరిగి చెల్లించి, మిగిలిన రూ.17.50 లక్షలు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ కేసులో ాూ2 ఉప్పాడి ఏ ఉమ్మెడ లావణ్య (40), ఔ/శీ ఉమ్మెడ శంకర్, నివాసం: జీడిమెట్ల, హైదరాబాద్ అనే నిందితురాలని ఇచ్చోడ పోలీసులు అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తులను నమ్మి ముందుగా డబ్బులు చెల్లించవద్దని, మోసాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్ సూచించారు.

## కాంగ్రెస్ నాయకులు ఢ కార్యకర్తలకు ముఖ్య గమనిక



అదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి ...... రేపు ఉదయం 8:00 గంటలకు నూతన డీసీసీ (ఱజజ) కార్యాలయ లంలో పూజా కార్యక్రమం ! అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు మరియు కార్యకర్తలకు నమస్కారం

ఇటీవల గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతన డీసీసీ కార్యాలయం కోసం స్థలాన్ని కేటాయించిన విషయం మనందరికీ తెలిసిందే.

ఈ కేటాయించిన స్థలంలో నూతన కార్యాలయం లో (గాంధీ పార్క్ మార్గంలో, విజయ డైరీ పక్కన) రేపు ఉదయం 8:00 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడుతుంది.

కావున, ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము.

కార్యక్రమ వివరాలు:

తేదీ/సమయం: రేపు ఉదయం 8:00 గంటలకు

ప్రాంగణం: విజయ డైరీ పక్కన,బాబు జగజీవన్ రామ్ చౌక్,గాంధీ పార్క్ మార్గం, అదిలాబాద్

## తిరుమలాపురంలో ముమ్మరంగా దోమల నివారణ చర్యలు.

పాకింగ్ మిషన్ ద్వారా దోమల మందు పిచికారీ చేయించిన సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో దోమల బెడదను నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పర్యవేక్షణలో పాకింగ్ మిషన్ ద్వారా దోమల మందును పిచికారీ చేయించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, మురుగు కాలువలు, దోమలు ఎక్కువగా వృద్ధి చెందే ప్రాంతాల్లో ప్రత్యేకంగా మందును పిచికారీ చేశారు. వర్షాకాలంలో దోమల వృద్ధి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.

గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రజలు కూడా సహకరించాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. దోమల నివారణతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు నిరంతరం చర్యలు కొనసాగిస్తామని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారం...

- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు ఆగస్టు13 (సి కే న్యూస్)పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు హాజరై నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులను ఆశీర్వదించి, వారికి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, వారు గౌరవంగా జీవించేందుకు సొంత గూడు కల్పిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో, ఇబ్బందులతో జీవించాల్సి వచ్చిందని తెలిపారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీలు ఇచ్చినప్పటికీ తమ సమస్యలను పట్టించుకోలేదని, సంవత్సరాల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా తమకు సొంత ఇల్లు మంజూరు కావడంతో తమ సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు తెలిపారు. తమ కుటుంబాలకు సొంత గూడు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, తమ సమస్యను పట్టించుకుని సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు అమ్మపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఐదుగురు కుటుంబాలకు సొంతింటి కల సాకారం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమం, ఆత్మగౌరవంతో కూడిన జీవనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని వారు పేర్కొన్నారు. "ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. ఒక కుటుంబానికి భరోసా, ఆత్మగౌరవం, భవిష్యత్తుకు పునాది. ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం" అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాధవి వెంకటేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాబు నాయక్, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు క్యామ నవనీత రాజు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, పెద్దమందడి మండలాధ్యక్షుడు వెంకటస్వామి,మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ.సత్యరెడ్డి,గట్టు యాదవ్, శ్రీనివాసులు, బాలు, సర్పంచులు, మాజీ సర్పంచులు,గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 21వసారి జాతీయ

- నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో అరుదైన రికార్డు...
- నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలు.. 20 సార్లు జెండా ఆవిష్కరణ...
- ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్ ప్రభుత్వాల్లో మంత్రిగా బాధ్యతలు...
- భద్రాద్రి కొత్తగూడెంలో ఈనెల 15న 21వసారి త్రివర్ణ పతాకావిష్కరణ....

సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 13: తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ ప్రస్థానంలో మరో అరుదైన ఘట్టం నమోదుకానుంది. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్న తుమ్మల.. నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇప్పటివరకు 20 సార్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆయన.. ఈనెల 15న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 21వసారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారు.

### నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా..

1985లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తుమ్మల నాగేశ్వరరావు.. ఎన్టీఆర్ ప్రభుత్వంలోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం చంద్రబాబు, కేసీఆర్ ప్రభుత్వాల్లోనూ మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ, సహకార, జౌళి శాఖల మంత్రిగా కొనసాగుతున్నారు. మైనర్ ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, ప్రొహిబిషన్-ఎక్సైజ్, మేజర్, మైనర్ ఇరిగేషన్ తదితర కీలక శాఖలను నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది.

### 20 సార్లు జెండా ఆవిష్కరణ.

మంత్రిగా ఉన్న సమయంలో దాదాపు ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ చేసే అవకాశం తుమ్మలకు దక్కింది. 1985 నుంచి 1989 వరకు ఐదుసార్లు, 1995 నుంచి 2003 వరకు తొమ్మిదిసార్లు, 2015 నుంచి 2018 వరకు నాలుగుసార్లు, 2024, 2025లో ఒక్కోసారి చొప్పున మొత్తం 20 సార్లు ఆయన జెండా ఆవిష్కరించారు. తాజాగా 2026 ఆగస్టు 15న 21వసారి పతాకావిష్కరణ చేయనున్నారు.

### ఐదుసార్లు ఎమ్మెల్యేగా..

తుమ్మల రాజకీయ జీవితంలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. పార్టీలు, ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధిగా తన స్థానాన్ని నిలబెట్టుకుంటూ నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. నలుగురు ముఖ్యమంత్రుల ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన ఆయన.. ప్రభుత్వపరంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే అరుదైన అవకాశం పొందడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### భద్రాద్రిలో 21వసారి..

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 15న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో 21వసారి ఈ గౌరవం దక్కడం ఆయన రాజకీయ జీవితంలో మరో ప్రత్యేక ఘట్టంగా నిలవనుంది.



### తుమ్మల జెండా ఆవిష్కరించిన సంవత్సరాలు:

1985, 1986, 1987, 1988, 1989, 1995, 1996, 1997, 1998, 1999, 2000, 2001, 2002, 2003, 2015, 2016, 2017, 2018, 2024, 2025.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- ఆదియోగి గురుపీఠం యోగి శిక్షణ సెంటర్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట లో వాల్మీకి భవన్ నందు ఆదియోగి గురుపీఠం యోగి 13 రోజులు శిక్షణ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.

ప్రతిరోజూ యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగా గురువు మాట్లాడుతూ...

పూర్వకాలంలో రుషులు యోగా సాధనతోనే అడవుల్లో చాలా కాలం పాటు తపస్సులు చేశారని, అలా వారు ఆరోగ్యాన్ని కాపాడుకున్నారన్నారు. యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థ జూన్ తేదీ 21నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రపంచవ్యాప్తంగా యోగా గుర్తింపుపొందడం మన దేశానికే గర్వకారణమన్నారు. వ్యాయామానికితోడు యోగా సాధనతో సత్ఫలితాలు ఉన్నాయని నిరూపితమయ్యాయన్నారు.

యోగాకు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విశేష గుర్తింపు లభించిందన్నారు.

మన తాతల కాలంలో బలమైన పోషకాలతో కలిగిన ఆహారాన్ని తీసుకునేవారు వారు 80 నుండి 100 సంవత్సరాల వరకు జీవించారు. కానీ ఇప్పుడు మనం తీసుకుంటున్న ఆహారాలలో సరైన పోషకాలు లేక 60 సంవత్సరాలకే మరణించడం జరుగుతుంది. అదేవిధంగా రకరకాల వ్యాధులతో హార్ట్ ఎటాక్ గుండెపోటులతో 30 సంవత్సరాలకి చనిపోవడం జరుగుతుంది. కాబట్టి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు గంట సేపు పాటు యోగాన్ని చేయాలి అని పేర్కొన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంత డబ్బులు సంపాదించిన ఆరోగ్యంగా లేకపోతే వృధానే అవుతుంది. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటి నుంచి మంచి నడవడిక మరియు యోగ ప్రాణాయామం పైన అవగాహన కల్పించాలి. మనం ఆరోగ్యంగా ఉంటేనే ఎంతైనా సంపాదించి కొనసాగించడం సాధ్యం అవుతుంది. ఆరోగ్యమే లేకుంటే ఎంత సంపాదించిన ఏమి లాభం లేదు. ప్రస్తుతం టెక్నాలజీ పెరుగుతున్న మనిషి ఆరోగ్యం నాశనం అవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట సేపు పాటు ఆరోగ్యం కోసం కేటాయించి మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని తెలిపారు.

శారీరక ప్రయోజనాలు ...

శరీరం వశ్యత, సమతుల్యత పెరుగుతాయి.

కండరాలు, వెన్నుపూస దృఢంగా మారుతాయి.

గుండె ఆరోగ్యం మెరుగవుతుంది, రక్తపోటు అదుపులో ఉంటుంది.

కీళ్ల నొప్పులు, దీర్ఘకాలిక నొప్పులు తగ్గుతాయి.

మానసిక ప్రయోజనాలు ...



ఒత్తిడి, ఆందోళన దూరం అవుతాయి. మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయి.

నిద్రలేమి సమస్య తగ్గి నాణ్యమైన నిద్ర వస్తుంది. జ్ఞాపకశక్తి, ఆలోచనా విధానం మెరుగవుతాయి.

శరీరం వశ్యత, సమతుల్యత పెరుగుతాయి. కండరాలు, వెన్నుపూస దృఢంగా మారుతాయి.

గుండె ఆరోగ్యం మెరుగవుతుంది, రక్తపోటు అదుపులో ఉంటుంది. కీళ్ల నొప్పులు, దీర్ఘకాలిక నొప్పులు తగ్గుతాయి.

మానసిక ప్రయోజనాలు

ఒత్తిడి, ఆందోళన దూరం అవుతాయి. మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయి. నిద్రలేమి సమస్య తగ్గి నాణ్యమైన నిద్ర వస్తుంది.

జ్ఞాపకశక్తి, ఆలోచనా విధానం మెరుగవుతాయి.

భవిష్యత్తు కాలంలో ప్రతి ఇంట్లో ఒక క్యాన్సర్ పేషంటు ఉంటాడు కాబట్టి మనము ప్రతిరోజు యోగ చేయడం వల్ల మనిషికి సంపూర్ణమైన ఆరోగ్యం ఏర్పడుతుందని తెలిపారు.

ఈ 13 రోజుల యోగ శిక్షణ ప్రతి ఒక్కరూ క్రమంగా నేర్చుకొని ఈ నేర్చుకున్న శిక్షణ ఇదే విధంగా కొనసాగిస్తే ప్రతిరోజు ప్రతి ఒక్కరు సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవించడానికి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే గా మాట్లాడుతూ....

యోగా అనేది భారతదేశంలో పుట్టిన 5,000 సంవత్సరాల నాటి ప్రాచీనమైన శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం. 'యుజ్' అనే సంస్కృత పదం నుండి ఇది వచ్చింది. దీని అర్థం శరీరం మరియు మనస్సును ఏకం చేయడం లేదా కలపడం. ఆసనాలు, ప్రాణాయామం శ్వాస నియంత్రణ అని అన్నారు.

పూర్వకాలంలో రుషులు యోగా సాధనతోనే అడవుల్లో చాలా కాలం పాటు తపస్సులు చేశారని, అలా వారు ఆరోగ్యాన్ని కాపాడుకున్నారన్నారు. యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థ జూన్ తేదీ 21నాడు అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రపంచవ్యాప్తంగా యోగా గుర్తింపుపొందడం మన దేశానికే గర్వకారణమన్నారు.

వ్యాయామానికి తోడు యోగా సాధనతో సత్ఫలితాలు ఉన్నాయని నిరూపితమయ్యాయన్నారు.

యోగాకు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విశేష గుర్తింపు లభించిందన్నారు.

ప్రతి ఒక విద్యార్థి ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరు ఉదయాన్నే యోగా చేయడం వల్ల మనకు మంచి ఆరోగ్యం లభిస్తుంది జ్ఞాపక శక్తి కూడా పెరగడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ యోగాన్ని వాకింగ్ను అలవాటు చేసుకుని మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ఆరోగ్యమే మహాభాగ్యమని అని పేర్కొన్నారు.

ఈ 13 రోజుల యోగ శిక్షణ కేంద్రం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గురూజీ నేర్పించిన సాధనలు ప్రతి ఒక్కరు తన జీవిత నేర్చుకుని 13 రోజులకే మాత్రమే కాకుండా నిరంతరం ప్రతిరోజు ఒక గంట సమయాన్ని కేటాయించి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలని కోరారు.

ఆరోగ్యమే మహాభాగ్యం ...

మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ...

యోగా అనేది ప్రాచీన కాలం నుండి యోగా ద్వారా గతంలో మన తాత వారు మన పెద్దలు, ప్రతిరోజు యోగా చేయడంతో వారు ఆరోగ్యంగా జీవించడం జరిగింది. బలమైన పోషకతో కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా నిండు నూరేళ్లు జీవించడం జరిగింది కానీ ఇప్పుడు పరిస్థితులు మనం తీసుకునే ఆహారాలలో పోషకాలు విలువలు లోపించడం జరుగుతుంది. పిల్లలు బయటికి పదార్థాలకు తినడం వల్ల పిల్లలు అనారోగ్య గురువు కావడం జరుగుతుంది. అదేవిధంగా పెద్దలు మద్యం ధూమపాదం తీసుకోవడం వల్ల మీ ఆరోగ్యాన్ని మీరే నాశనం చేసుకోవడం జరుగుతుంది. కాబట్టి చెడు అలవాలకు అలవాటులకు దూరంగా ఉండాలి మంచి పోషకాలు కలిగిన సహజసిద్ధమైన ఆహారాలు తీసుకోవాలి ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యతో మీ కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా.

గురువుగారు నిర్వహిస్తున్న యోగ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నా.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్స్ నాగులు యాదవ్, రామలింగేశ్వర కాంమ్లే, వీఎ సత్యం, చంద్రశేఖర్, జిల్లా డీసీసీ వింగ్ వైద్య ఆరోగ్య అధ్యక్షుడు నర్సింగ్ రావు, మాజీ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, ఇసాక్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, వంట భాస్కర్, వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మన్న, ప్రవీణ్, కిరణ్,వీరేష్ కిట్టు, నాగార్జున, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు రద్దుకు జోక్యం చేసుకోవాలని మహేష్ బాబుకు జేఏసీ విజ్ఞప్తి

సి కే న్యూస్ షాద్ నగర్ :ఆగస్టు 23:సిద్దాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న హీరో మహేష్ బాబు ఈ అంశంలో జోక్యం చేసుకుని, ప్రతిపాదిత డంపింగ్ యార్డును రద్దు చేయించాలని సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (రాణవూ జీూజ) కోరింది.

జేఏసీ కన్వీనర్ పినపాక ప్రభాకర్ మహేష్ బాబుకు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా విజ్ఞప్తి పంపినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో "ఈకో టౌన్" పేరుతో డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం 86 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీకి బదలాయిస్తూ జీవో ఆర్టీ నెంబర్ 641 జారీ చేసిందని ఆయన లేఖలో పేర్కొన్నారు.

### ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం

సిద్దాపూర్ గ్రామం పచ్చని పంట పొలాలు, కూరగాయల ఉత్పత్తికి ప్రసిద్ధి అని ప్రభాకర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా లేని పశు సంపద ఇక్కడ ఉందని, గ్రామస్తులు వ్యవసాయం, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో అమెజాన్, నాట్కో, ఎంఎస్ఎన్, మైక్రోసాఫ్ట్, పోకర్న్ వంటి భారీ పరిశ్రమలు ఉన్నాయని గుర్తు చేశారు.

ముస్లింలు, హిందువులు పవిత్రంగా భావించే జహంగీర్ పీర్ దర్గా, పలు ప్రాచీన దేవాలయాలు ఇక్కడ ఉండటంతో డంపింగ్ యార్డు వల్ల వాటి పవిత్రతకు భంగం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

### పర్యావరణ, ఆరోగ్య ప్రమాదాలు

డంపింగ్ యార్డు వల్ల దుర్వాసన, లీచెట్ ద్వారా భూగర్భ జలాల కాలుష్యం, మీథేన్, కార్బన్ డయాక్సైడ్, హైడ్రోజన్ సల్ఫైడ్ వంటి వాయువుల విడుదలతో శ్వాసకోశ సమస్యలు, అస్తమా, చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని లేఖలో పేర్కొన్నారు. మీథేన్ వల్ల మంటలు చెలరేగే అవకాశం కూడా ఉందన్నారు.

కలుషిత నీరు గొలుసుకట్టు చెరువుల ద్వారా హైదరాబాద్‌కు తాగునీరు అందించే హిమాయత్ సాగర్‌లో కలిసే ప్రమాదం ఉందని, దీనివల్ల 20 లక్షల మంది ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. మూసి సుందరీకరణ చేస్తామంటూనే మళ్లీ కాలుష్య నీటిని మూసిలోకి వదలడం సమంజసం కాదని ప్రశ్నించారు. విమానాశ్రయానికి సమీపంలో ఉండటంతో డంప్‌యార్డుకు వచ్చే పక్షుల వల్ల విమానాలకు ప్రమాదం, భూగర్భ గ్యాస్ లైన్ ఉండటంతో పెద్ద ప్రమాదాల అవకాశం, భూముల ధరలు పడిపోయే ప్రమాదం కూడా ఉందని వివరించారు.

### మహేష్ బాబు సహాయం కోరుతూ

మహేష్ బాబు ఇప్పటికే సిద్దాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పనులు చేస్తున్నారని, ఈ డంప్‌యార్డు వల్ల సిద్దాపూర్‌తో పాటు చుట్టుపక్కల 50 గ్రామాల ప్రజల జీవనం దెబ్బతింటుందని పినపాక ప్రభాకర్ పేర్కొన్నారు.

కావున మానవతా దృక్పథంతో ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, జీవో ఆర్టీ నెంబర్ 641ను వెనక్కి తీసుకునేలా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.